ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
శనివారం 27 జనవరి 2024

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మూడుచింతలపల్లి, జనవరి 26: కేశవపూర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారికమురళీగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ ఇస్తారి, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వికారాబాద్ కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

మువ్వన్నెల రెపరెపలు



వికారాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో 75వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఊరూవాడల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. వికారాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి, మేడ్చల్- మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్ జాతీయ జెండాలను ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అంజేశారు.

వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రదర్శనశాలలను ప్రారంభించిన కలెక్టర్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, బీసీ కమిషన్ సభ్యుడు ఎన్.శుభప్రద్ పటేల్, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లు సందర్శించి పని తీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, జడ్పీ వైస్ చైర్మెన్ బైండ్ల విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్‌గౌతమ్

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

- సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించేలా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం
- హక్కులను సద్వినియోగం చేసుకోవాలి.. బాధ్యతలు నిర్వర్తించాలి
- పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకల్లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : ప్రజల ఉద్యమ ఆకాంక్షలు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యాలని, ప్రతి పౌరుడు తన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ... బాధ్యతలను విస్మరించకుండా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి గణతంత్ర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అంతకు ముందు కలెక్టర్ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందుతూ, బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానఅవకాశాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి, రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాలను డిసెంబర్ 9వ తేదీ నుంచి అమలు పరుస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 25,08,608 మంది ఉచితబస్సు ప్రయాణ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం అమలుకు గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల్లో 623 బృందాల ద్వారా 2,84,275 దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం బాధ్యతగా గుర్తించిందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు బ్యాంకులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహిస్తుండగా, హైదరాబాద్‌లో మహాత్మాజ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లో ప్రతిమంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణికి రాష్ట్ర మంత్రులు హాజరై ప్రజా సమస్యలు వింటున్నారని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, ప్రజలకు అధికారులకు, పోలీసు యంత్రాంగానికి, పారిశుధ్య కార్మికులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



వేదికపై కలెక్టర్, ఎస్పీ కోటిరెడ్డి, శుభప్రద్ పటేల్, అదనపు కలెక్టర్లు

ఎస్‌హెచ్‌జీ సంఘాలకు రుణాల చెక్కులు పంపిణీ

ఆర్థిక పునరావాసం పథకం కింద 26 మంది దివ్యాంగులకు రూ.17.50 లక్షల ఆర్థిక సాయాన్ని కలెక్టర్ అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 539 స్వయం సహాయక సంఘాలకు రూ.28.75 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును కలెక్టర్ పంపిణీ చేశారు. స్త్రీ నిధి ద్వారా 331 స్వయం సహాయక సంఘాలకు రూ.6.20 కోట్ల చెక్కును అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పూడూరు ఎన్కేపల్లి మోడల్ స్కూల్, వికారాబాద్ జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, సంగం లక్ష్మీబాయి గురుకుల, కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన 241 మంది ప్రభుత్వ, స్థానిక సంస్థల అధికారులకు, ఉద్యోగులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



వికారాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అన్ని రంగాల్లో జిల్లా ముందంజ

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్. జనవరి (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందుంజలో ఉందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతూజిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలను జిల్లా యంత్రాంగం అట్టహాసంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ పోట్రు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ నగర శివారులో ఉన్న మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషిచేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా గత సంవత్సరాల కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల సంబంధించి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జిల్లా అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధురాలును సత్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లాగ్రామీణాభివృద్ధి శాఖ(డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు చెక్కును అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీసీపీ నిఖిత, డీఆర్‌ఓ హరిప్రియ, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధురాలికి కలెక్టర్ సన్మానం



మేడ్చల్ కలెక్టరేట్‌లో విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

సాయంపై సందిగ్ధం!

- ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు
- రెండో విడత లబ్ధిదారులకు మొండిచెయ్యేనా ?


రెండో విడత దళితబంధుపై నీలినీడలు

దళితబంధు రెండో విడత కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తారా.. లేక నిలిపివేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాకు కేటాయించిన 3,938 యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు కూడా కేటాయించింది. రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో తాత్కాలికంగా నిలిచిపోయింది. ఆ తర్వాత ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దళితబంధు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండా నిలిపివేశారు. దళిత బంధు నిధులపై ప్రస్తుతం ఫ్రీజింగ్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో దళిత బంధు పథకం కొనసాగుతుందా, లేక పథకం అమల్లో మార్పులు చేస్తారా అనేది స్పష్టత రాలేదు.

వికారాబాద్, జనవరి 26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అమలు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నార్థకంగా మారింది. దళితబంధు పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై స్పష్టత కొరవడింది. ఈ పథకం అమలుపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటనా చేయకపోవడంతో దళితబంధుకు ఎంపికైన వారిలో ఆందోళన నెలకొంది. దళితుల ఆర్థికాభివృద్ధి కోసం అని బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి ఎంపికైన పేద దళితులకు రూ.10లక్షల సాయం అందింది ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం లక్ష్యం. అలాగే లబ్దిదారు ఎంచుకున్న రంగంలో నైపుణ్య శిక్షణ ఇప్పించి వారు రాణించేలా ప్రోత్సహించాలని 2021 ఆగస్టు 16న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం తొలిదశలో రెండు విధాలుగా అమలు చేశారు. ఎంపిక చేసిన ప్రాంతంలో అమలు చేయడం ఒక విధానం. నియోజకవర్గాల వారీగా అమలు చేయడం రెండోది. కాగా.. వికారాబాద్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా దళితబంధును అమలు చేశారు. ఈ పథకం కింద మొదటి విడత జిల్లాకు 358 యూనిట్లు మంజూరయ్యాయి. వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలకు వంద వంతున యూనిట్లు మంజూరు కాగా, పరిగి నియోజకవర్గానికి 80, కొడంగల్, చేవెళ్ల(నవాబ్‌పేట మండలం) నియోజకవర్గాలకు 18 యూనిట్ల చొప్పున మంజూరయ్యాయి. మొదటి విడత యూనిట్లన్నీ గ్రౌండింగ్ చేశారు. మొదటి విడత 100 యూనిట్ల చొప్పున మంజూరు చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. రెండో విడత మాత్రం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 1,100 యూనిట్ల చొప్పున మంజూరు చేసింది. దీంతో జిల్లాకు 3,938 యూనిట్లు మంజూరయ్యాయి. వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలకు 1,100 యూనిట్ల వంతున, పరిగికి 880 యూనిట్లు, కొడంగల్‌కు 660యూనిట్లు, చేవెళ్ల పరిధి నవాబ్‌పేట మండలానికి 198యూనిట్ల చొప్పున మంజూరయ్యాయి.

సాయంపై సందేహాలు

రెండవ విడత దళితబంధు పథకం కింద జిల్లాకు కేటాయించిన 3938 యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు కూడా కేటాయించింది. రెండో విడత లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆ ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఆ తరువాత ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దళితబంధు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండా నిలిపివేశారు. దళిత బంధు నిధులపై ప్రస్తుతం ఫ్రీజింగ్ విధించినట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో దళిత బంధు పథకం కొనసాగుతుందా, లేక పథకం అమల్లో మార్పులు చేస్తారా అనేది స్పష్టత రాలేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం పేరిట ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించింది. ఈ మేరకు చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటన చేసింది. దళితబంధు రెండో విడత ఎంపికైన వారిని పథకం వర్తింపజేస్తారా, లేక పథకంలో మార్పు చేసి అమలు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.



లబ్ధిదారుల ఎంపికల్లో రాజకీయ జోక్యంపై విమర్శలు

మొదటి విడత ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారినే గుర్తించి యూనిట్లకు నిధులు మంజూరు చేశారు. మొదటి విడత లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం మితిమీరిందని, బంధువులకు, కుటుంబ సభ్యులు, సన్నిహితులకే ఎక్కువ యూనిట్లు ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో లబ్ధిదారుల ఎంపికలో అధికారులను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే తాము సిఫారసు చేసిన వారినే ఎంపిక చేయాలని, లేకుంటే తమకు, పార్టీకి పేరు రాదని అప్పటి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకు తెచ్చారు. దీంతో రెండో విడతలో లబ్ధిదారుల ఎంపిక బాధ్యత అధికారులదేనని ప్రభుత్వం ప్రకటించినా.. అప్పటి ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారినే ఎంపిక చేశారు. ఎమ్మెల్యేలు లబ్ధిదారుల జాబితాను కలెక్టర్లకు పంపించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు మండలాధికారులను పంపి దళితబంధుకు అర్హత ఉన్నట్లు విచారణ చేసి చివరకు వారినే ఎంపిక చేశారు. జిల్లాలో 2వేల మందికిపైగా లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఇదిలా ఉంటే రెండో విడత ఎంపికలోనూ రాజకీయ జోక్యం మితిమీరిందనే విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. పేరుకు మాత్రం ఎంపిక కమిటీల్లో ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లను మెంబర్లుగా పెట్టారు. చివరకు ఎమ్మెల్యే మాటే చెల్లుబాటైందన్న విమర్శలొచ్చాయి. దళితబంధును బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులకే వర్తింపజేశారనే ఆరోపణలున్నాయి.

'ఆకలి'వేట



ఓ పక్క తిండి గింజల సాగు కోసం రైతు పొలాన్ని దమ్ము చేస్తుంటే.. మరో పక్క కొంగలు ఆకలి తీర్చుకునేందుకు వేట మొదలు పెట్టాయి. కడుపు నింపుకునేందుకు ట్రాక్టర్ వెంట ఎగురుతూ పొలంలో ఇలా ఆహారం సంపాదించుకుంటూ కనిపించాయి. బషీరాబాద్ మండలం జీవన్గి రోడ్డు మార్గంలోని ఓ రైతు పొలంలో ఇలా పదుల సంఖ్యలో కొంగలు ఆహార వేటలో నిమగ్నమై ఉండగా శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' కెమెరా క్లిక్ మనిపించింది.

బషీరాబాద్, జనవరి 26



సుగుణ స్టీల్ ఫ్యాక్టరీ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

స్టీల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలని రైతుల ధర్నా

పరిగి,జనవరి 26: పరిగి మండలం లక్ష్మీదేవిపల్లి శివారులోని సగుణ స్టీల్ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే పొల్యూషన్‌తో పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని శుక్రవారం ఫ్యాక్టరీ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. స్టీల్ ఫ్యాక్టరీ గేటుకు అడ్డంగా రాళ్లు వేసి నిరసనను వ్యక్తం చేశారు. నారాయణపూర్, రాఘవాపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామాల రైతులకు నష్టం జరుగుతుందని తెలిపారు. కంపెనీ నుంచే దుమ్ము, పొగతో పంటలు పండకుండా పోతున్నాయని తెలిపారు. దీని వల్ల పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీని సీజ్ చేయాలని, లేనిచో కంపెనీ పరిసరాల్లోని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని గ్రామాల రైతులతో కలిసి కంపెనీని మూసివేసేందుకు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్దే ధ్యేయం

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు , జనవరి 26 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధి , పేదరిక నిర్మూలనే ఇందిరమ్మ పాలన ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చింతలపల్లి గ్రామంలో రూ.20 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎంపీపీ అనితవిజయ్, వైస్ ఎంపీపీ జక్కుఅనంతరెడ్డి, సర్పంచ్ మంజులయాదయ్యతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. రూ.5లక్షల ఎంపీ నిధులతో చేపట్టబోయే అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవనాలు లేని అన్ని పంచాయతీలకు త్వరలో నూతన భవనాలు నిర్మిస్తామని చెప్పారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి రోగులకు మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చింతలపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో పారుఖ్‌హుస్సేన్, డీఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షడు జగన్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు కాలె మల్లయ్య, కృష్ణనాయక్, కృష్ణయ్యగౌడ్, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, విజయ్‌రాథోడ్, తాళ్ల రవీందర్, మెకానిక్ బాబా, సుధాకర్, కుమార్, పాల్గొన్నారు.

తలకొండపల్లి: ఖానాపూర్‌లో నూతనంగా రూ.30 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక సర్పంచ్ బొజ్జ వెంకట్రామ్ రెడ్డి, ఎంపీటీసీ సరిత గణేశ్ , వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. పంచాయతీ కార్యదర్శి అలివేలు, నాయకులు యాదయ్య గౌడ్, దశరథ రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామన్‌గౌడ్, రఘుమారెడ్డి,బాలస్వామి, అనంత రాములు, దామోదర్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, బిక్షమయ్య గౌడ్, శివాజీ, కరుణాకర్, డోకూరు ప్రభాకర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస మూర్తి, అంతిరెడ్డి, శ్రీశైలం, నరేందర్, అంబాజీ, రమేశ్, పాల్గొన్నారు.


చింతలపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

రోడ్డు ప్రమాదంలో

ఉపాధ్యాయుడు దుర్మరణం

● ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్.. అక్కడికక్కడే మృతి

● గణతంత్ర వేడుకలకు వెళ్తుండగా ఘటన

కొందుర్గు/కులకచర్ల, జనవరి 26 : ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొనడంతో ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనరంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ శివారులో శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో జరిగింది.ఎస్సై కృష్ణయ్య కథనం మేరకు.. వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన జన్పల లక్ష్మారెడ్డి (40) రంగారెడ్డి జిల్లా జిల్లెలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కాగా, గణతంత్ర వేడుకల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 4.30గంటల సమయంలో లక్ష్మారెడ్డి బండవెల్కిచర్ల నుంచి జిల్లెలగూడకు బైక్ పాఠశాలకు బయలుదేరాడు. మార్గమధ్యలో కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ శివారులో షాద్ నగర్-పరిగి రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. దీంతో అక్కడికక్కడే లక్ష్మారెడి మృతి చెందాడు. మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దీంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.


లక్ష్మారెడ్డి(ఫైల్)

ఆరేళ్ల నిరీక్షణకు మోక్షం

● పాత జాతీయ రహదారి విస్తరణ పనులను

ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 26 : షాద్‌నగర్ నుంచి సోలిపూర్ వై జంక్షన్ మధ్య నిలిచిపోయిన పాత జాతీయ రహదారి విస్తరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కొత్తూరు నుంచి సోలిపూర్ వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ కోసం 2018లో గత ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని, ఈ పనులను ప్రారంభించి కొత్తూరు నుంచి సోలిపూర్ వరకు మాత్రమే చేపట్టారని అన్నారు. అధికారులతో సమావేశం నిర్వహించగా పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతోనే కాంట్రాక్టర్ పనులను నిలిపివేయడంతో మిగతా పనులు ఆటంకం కలిగిందని చెప్పారు. సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. అలాగే షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలిపూర్ వరకు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, ఆ బిల్లులను కూడా చెల్లిస్తామని చెప్పడంతో పనులు ప్రారంభించారని తెలిపారు. బిల్లులు చెల్లించక నిలిచిపోయిన ఇతర పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.


రోడ్డు విస్తరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి

బీజేపీలోకి బొత్స శ్రీకాంత్

● పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో చేరిక

వికారాబాద్, జనవరి 26 : బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొత్స శ్రీకాంత్ సొంత గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి జిల్లా అధ్యక్షుడితో విభేదాలతో పాటు, సరైన నాయకుడికి టికెట్ ఇవ్వలేదని బొత్స శ్రీకాంత్ పార్టీ మారారు. ఇటీవల జిల్లా అధ్యక్షడిగా మాధవరెడ్డి నియామకమవడంతో తిరిగి బీజేపీ చేరగా శ్రీకాంత్‌కు ఆయన పార్టీ కండూవా కప్పి ఆహ్వానించారు.

ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వొద్దు

తాండూరు రూరల్, జనవరి 26 : మండల పరిధిలోని వీరశెట్టిపల్లిలోని గోనూరు కాగ్నా నది నుంచి ఇసుక తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని సర్పంచ్ నాగప్ప, మాజీ సర్పంచ్ చీమల నర్సింహులు, రైతులు ఎం.నర్సింహులు, కట్టెల నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు తహసీల్దార్ తారాసింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనూరు కాగ్నా నదిలో నుంచి ఇసుక తరలించేందుకు అనుమతులు పొంది పరిమితికి మించి తరలిస్తున్నారని తహసీల్దార్‌కుచెప్పారు. వెంటనే అనుమతులు రద్దు చేసి ఇసుక తరలింపును అరికట్టాలని వారు కోరారు.

పోటీ పరీక్షల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ

కొడంగల్‌రూరల్, జనవరి 26: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం భద్రచలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇగ్నేట్ ఫెస్ట్ పోటీ పరీక్షల్లో కొడంగల్ మండలంలోని పాత కొడంగల్ గిరిజన బాలుర పాఠశాల విద్యార్థి పి.హరిచందర్ ప్రతిభ కనబర్చాడు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురుకుల విద్యాలయ సంస్థల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్, డి.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కార్యదర్శుల చేతుల మీదుగా నగదు రూ.5వేలు, ప్రశాంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బల్‌రాం, హరిచందర్‌ను సన్మానించి అభినందించారు.


హరిచందర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న నవీన్ నికోలస్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● సినీనటి గీతాభాస్కర్

ఘట్‌కేసర్, జనవరి 26: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సినీనటి గీతాభాస్కర్ అన్నారు. శుక్రవారం కొండాపూర్‌లోని విజ్ఞాన్ ప్రభోదనంద ప్రశాంతి నికేతన్, నాగారంలోని విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ రాణించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తూంటే తమ షూటింగ్‌లు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. అనేక విద్యాలయాల్లో కనీసం విద్యార్థులు ఆటస్థలం కనిపించడం లేదని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్‌లు శ్రీనివాసరావు, సరితారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సినీనటి గీతాభాస్కర్

స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న 'ఇండియన్ ఆఫ్‌రోడ్ క్లాన్'



కీసర, జనవరి 26: గణతంత్ర వేడుకల్లో భాగంగా నగరంలోని 'ఇండియన్ ఆఫ్‌రోడ్ క్లాన్' బైకింగ్ గ్రూపునకు చెందిన 30 మంది బైక్ రైడర్లు యూటీఎమ్ సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కీసర ప్రాంతంలోని వ్యర్థపదార్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో పృథ్వీ, యోగేష్, తేజా, ప్రణీత్, కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా







ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రసంశాపత్రాలు అందజేశారు. వివిధ శాఖల్లో ఉత్తమంగా పనిచేసిన అధికారులను గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కె.శశాంక, వికారాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, , మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్ నుంచి వీరు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



వికారాబాద్ జిల్లా



వికారాబాద్: అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి







మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా







చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ఆమనగల్లు/కందుకూరు, జనవరి 26: విద్యార్థులు ప్రాథమిక దశనుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రీడలు శారీర ధారుఢ్యం, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడల ముగింపు సమావేశం శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు చందులాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన శ్రీపాతి కొండల్ రెడ్డి, గోలి విజయరెడ్డి సహకారంతో సమకూర్చిన బహుమతులను వారు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా క్రికెట్ పోటీల్లో యువత రాణించాలని బేగరికంచ నాయకుడు డిల్లీ నవీన్ కోరారు. రెండు రోజుల పాటు గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలోని క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకం అందించేందుకు ప్రతి సంవత్సరం గ్రామ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో నాలుగు టీమ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జీఎం డాక్టర్ అల్వాల్‌రెడ్డి

డాక్టర్ బీవీ రావు సేవలు అజరామరం

▸▸ వెంకటేశ్వర హేచరీస్ జీఎం డాక్టర్ అల్వాల్‌రెడ్డి

కొత్తూర్, జనవరి 26 : పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ రావు సేవలు అజరామరమని వెంకటేశ్వర్ హేచరీస్ జనరల్ మేనేజర్ డాక్టర్ అల్వాల్‌రెడ్డి అన్నారు. బీవీ రావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ వద్ద గల వేంకటేశ్వర హేచరీస్ పరిశ్రమ ఆవరణలో శుక్రవారం ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అల్వాల్‌రెడ్డి మాట్లాడుతూ బీవీ రావు పౌల్ట్రీ పరిశ్రమను స్థాపించి లక్షలాది కోళ్ల పెంపకందారుల కుటుంబాల్లో ఆనందం నిలిపిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలకు పునరంకితం అవుదామని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో పనిచేస్తున్న 5వేల మంది కార్మికులకు ఉచితంగా దుస్తులు పింపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంజయ్, రామారావు, నారాయణరెడ్డి, రవికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ

మాడ్గుల, జనవరి 26 : మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ గౌరవరం పద్మ అన్నారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ వార్డులో అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.3లక్షల50వేలతో చేపట్టే పనులకు సర్పంచ్ పల్లేటి పద్మ యాదయ్యతో కలిసి ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈ సందర్భగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటంతో ఈగలు, దోమల ఉధృతి పెరిగి గ్రామస్తులు రోగాలబారిన పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్యగౌడ్, కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు గౌరవరం వెంకట్‌రెడ్డి, జంగయ్య, నామ్ రాంరెడ్డి, ఉడుతల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాజీ యువజన సంఘం అధ్యక్షుడిగా యాదగిరి



నియామకపత్రాన్ని అందజేస్తున్న నరేందర్

కొందుర్గు, జనవరి 26: మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా మొద్దు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ శుక్రవారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా పెద్దబాయి శేఖర్, మంగళి హరీష్, కార్యదర్శులుగా కె.శ్రీకాంత్, కె.రవికిశోర్, ఎం.వంశీ, జి.మల్లేష్, కె.ప్రశాంత్, కోశాధికారిగా జె.వినోద్‌లను ఎన్నుకున్నారు.

ప్రజాభీష్టానికనుగుణంగా పథకాలు రూపొందించాలి

తలకొండపల్లి, జనవరి 26 : ప్రజాభీష్టానికనుగుణంగా ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాలని వెల్జాల సర్పంచ్ సంగీత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ లు కోరారు. ప్రజాపర్యవేక్షణతోనే పనులు నాణ్యతగా, వేగవంతంగా జరుగుతాయని ఆమె అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, ప్రభుత్వ పాఠశాలలో భోజన శాలను శుక్రవారం జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ముజుబుర్ రహెమాన్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సంగీత ప్రారంభించారు. ఐదేళ్లలో వెల్జాల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలిపినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు చోటు లేకుండా ప్రజలంతా పాలుపంచుకోవాలని సంగీత కోరారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, ఉపసర్పంచ్ అజీజ్, వార్డు సభ్యులు యాదయ్య, శ్రీను, పెంటయ్య, విజయ్, శ్రీరామ్, జంగయ్య, గిరి, బుచ్చయ్య, సీసీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి


వికారాబాద్: జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


గ్రంథాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ


మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


తాండూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

● ఘనంగా గణతంత్ర వేడుకలు ● ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండా ఎగరవేసిన అధికారులు ● ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ అనంతరం ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.


వికారాబాద్: డీఆర్‌డీఏ స్టాల్ ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ, బీసీ కమిషన్ సభ్యుడు


వికారాబాద్ కోర్టులో జెండా ఎగరవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి సుదర్శన్


పరిగి: ఎమ్మెల్యే కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


వికారాబాద్: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో జెండా వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


శామీర్‌పేట: సెలెబ్రిటీ రిసార్ట్స్‌లో గణతంత్ర దినోత్సవంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఆర్బీఐ మేనేజర్ జయలక్ష్మి


పరిగి: గణతంత్ర దినోత్సవంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


వికారాబాద్ పట్టణంలోని భృంగీ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



ధారూర్: న్యూలయోలా స్కూల్‌లో..


వికారాబాద్ ఎస్పీకి బుడతడి సెల్యూట్


తాండూరు మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి


ఘట్‌కేసర్: పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న కమిషనర్ వేమన్‌రెడ్డి, చైర్మన్


వికారాబాద్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్


కీసర: మండల పరిషత్ కార్యాలయంపై జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ


ఘట్‌కేసర్: మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న కమిషనర్ సాబేర్ అలీ


శామీర్‌పేట్: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎంపీడీవో వాణి,


మర్పల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్


పూడూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ మల్లేశం


తాండూరు రూరల్: స్త్రీశక్తి భవనం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎంపీపీ అనితాగౌడ్


కొడంగల్: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాల విద్యార్థులు


కొడంగల్ రూరల్: చిన్ననందిగామలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ సావిత్రమ్మ


మోమిన్‌పేట్: ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎంపీడీవో శైలజారెడ్డి


దోమ: తహసీల్దార్ కార్యాలయంలో గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న తహసీల్దార్ పురుషోత్తం


మూడుచింతలపల్లిలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న సర్పంచ్ జాము రవి


పూడూరు మండల కేంద్రంలో జాతీయ నాయకులు, భరత మాత వేషధారణలో చిన్నారులు


కులకచర్ల: చౌడాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్ ప్రభు


బషీరాబాద్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, తదితరులు


బొంరాస్‌పేట్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు


బంట్వారం: కరీంపూర్‌లో పంచాయతీ కార్యాలయం ఎదట జెండా ఎగరవేస్తున్న సర్పంచ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనిల్


పెద్దేముల్: మండల కేంద్రంలోని సొసైటీవద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి


కొడంగల్: తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో తహసీల్దార్ విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు

ఆయకట్టుకు సాగునీరు విడుదల


సాగునీటిని విడుదల చేస్తున్న సర్పంచ్ ఆంజనేయులు

మూడుచింతలపల్లి, జనవరి 26: యాసంగి పంటల సాగుకు లక్ష్మాపూర్ పెద్ద చెరువు ఆయకట్టుకు సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ వైద్యనాథ్ శుక్రవారం సాగునీటిని వదిలిఆరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి పంటకు నీరు విడుదల చేశామని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీల ప్రారంభం


మోత్కుర్‌లో గ్రామపంచాయతీని ప్రారంభిస్తున్న సర్పంచ్ కేశవులు, వైస్‌ఎంపీపీ మల్లేశం

దోమ, జనవరి 26: మోత్కుర్, గుండాల్ గ్రామాల్లో శుక్రవారం నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలను సర్పంచ్ గెరిగంటి కేశవులు, సుజాత, వైస్‌ఎంపీపీ జి.మల్లేశం, ఉపసర్పంచ్ కరణం శ్రీకాంత్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు, పీఏసీఎస్ డైరెక్టర్, మాజీసర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని మరిచిన అధికారులు


దోమ: బొంపల్లి పల్లె దవాఖానాలో ఎగరని జాతీయ జెండా

దోమ, జనవరి 26: మండలంలోని బొంపల్లి గ్రామంలోని పల్లె దవఖానాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించలేదు. సంబంధిత అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలను మర్చిపోయారు. జాతీయ జెండాను ఎగరవేయకపోవడంతో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బషీరాబాద్: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు అధికార, సిబ్బంది జెండావిష్కరణలో నిబంధనలు ఉల్లఘించారు. చిన్నపాటి కర్రకు జాతీయ జెండాను కట్టి బ్యాంకు భవనంపై ఎగురవేశారు. బ్యాంక్ అధికారులకు ఇంత నిర్లక్ష్యం తగదని విద్యావంతులు అంటున్నారు.

జోరుగా మద్యం అమ్మకాలు

గణతంత్ర దినోత్సవం వేళ మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్ అధికారులు వైన్స్‌షాపులకు సీల్ వేసినా బెల్టు షాపులే కేంద్రంగా మద్యం అమ్మకాలు యథావిధిగా కొనసాగాయి. డ్రైడేను దృష్టిలో ఉంచుకుని ఒక రోజు ముందుగానే మద్యం నిల్వలను వైన్స్ షాపుల నుంచి బెల్టు షాపులకు తరలించారు. తాండూరు ఎక్సైజ్ పరిధిలోని బషీరాబాద్‌లో రెండు వైన్స్‌లు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఊరికి నాలుగైదు చొప్పున బెల్టుషాపులు ఉన్నాయి. గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి.



బషీరాబాద్: ఎస్‌బీఐ బ్యాంకు కార్యాలయంపై చిన్నపాటి కర్రకు జాతీయ జెండా

ఎన్నికల వరకూ సర్పంచులను కొనసాగించాలి

తాండూరు, జనవరి 26: తాండూరు పంచాయతీ ఎన్నికలు అయ్యే వరకు ఉన్న ఇప్పుడున్న సర్పంచులను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెలలో సర్పంచుల పదవీ కాలం పూర్తవుతున్న సందర్భంగా తాండూరులోని ఆయన నివాసంలో శుక్రవారం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రజలకు సర్పంచులు చేసిన కృషి మరవలేనిదన్నారు. బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు, కోటిపల్లి మండలాల చెందిన సర్పంచులను సన్మానించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

తాండూరు, జనవరి 26: తాండూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కట్కం వీరేందర్ అధ్యక్షతన సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, సంఘం కార్యదర్శి కోట మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు ఆలంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివదీక్షలు ప్రారంభం


హస్నాబాద్‌లో శివ దీక్ష తీసుకున్న భక్తులు

కొడంగల్ రూరల్, జనవరి 26: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొడంగల్ మండలంలో భక్తులు శివమాల ధారణతో దీక్షలు ప్రారంభించారు. మండలంలోని హస్నాబాద్ గ్రామంలో శుక్రవారం 25 మంది భక్తులు మండల దీక్షలు చేపట్టారు. అంతకు ముందు గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేపట్టారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ కూలీ మృతి

ధారూరు, జనవరి 26: భార్య డబ్బులు ఇవ్వడం లేదని మనస్తాపం చెంది ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేయగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన శుక్రవారం ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన వీరేశం(46) కూలీపనులు చేసుకుంటూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ దానికి బానిసయ్యాడు. భార్య పద్మమ్మ ఇక డబ్బులు ఇవ్వనని చెప్పడంతో ఈ నెల 17న రాత్రి బయటకు వెళ్లిన వీరేశం తిరిగి వచ్చి డోర్ కట్టి కింద పడిపోయాడు. బయటకు వచ్చి చూసిన పద్మమ్మ వీరేశం పురుగుల మందు తాగినట్లుగా గుర్తించి కుటుంబ సభ్యుల సాయంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అక్కడ చికిత్స పొందుతూ వీరేశం మృతిచెందాడు. అతని భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

సేవా గుణంతో మెలగాలి

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

తాండూరు, జనవరి 26: ప్రతీఒక్కరు సేవా గుణంతో మెలగాలని జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఖాంజాపూర్ సమీపంలోని మిరాకిల్ గ్యాస్పల్ చర్చి సిల్వర్ జూబ్లి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ స్టీవెన్సన్, సతీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, డీసీసీబీ డైరెక్టర్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.